




HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 12-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# చికిత్స పేరుతో శ్రీ అంబికాలో దోపిడీ

- బయటకి ఎంబీబీఎస్ ఆసుపత్రి..లోపల చికిత్స ఆర్ఎంపీ.
- ఆయన చదివు చారెడు..చికిత్స బారెడు..
- గతంలో కేసు నమోదైన ఈ ఆర్ఎంపీ తీరు మారలే..చికిత్స ఆపలే..
- అందినకాడికి దోచుకుంటు రోగుల జేబులకు చిల్లు పెడుతున్న వైనం
- కనీసం ఈ ఆసుపత్రిలో బిల్లులు ఇవ్వని పరిస్థితి.
- అడిగితే చికిత్స చేయమంటూ వెనక్కి పంపుతున్న ఆ డాక్టర్..
- అన్ని తెలిసిన చర్యలు తీసుకోని వైద్యఆరోగ్యశాఖ అధికారులు..

" వైద్యో నారాయణో హరి అన్నారు...వైద్యులు ప్రాణాలు పోసే నారాయణుడే కావచ్చుకానీ ఇప్పుడు వైద్యం వ్యాపారమైంది.హాస్పిటల్ రంగం బంగారు గుడ్లు పెట్టే బాతుగా మారింది.ఈ అవకాశాన్ని ఆదునుగా చేసుకొని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ పేట్ మండలంలో ఓ ఆర్ఎంపీ డాక్టర్ ఆయనతో పాటు ఒక ఎంబీబీఎస్ పట్టా సర్టిఫికెట్లు ఉన్నా డాక్టర్ తో కలిసి శ్రీ అంబిక ఎంబీబీఎస్ హాస్పిటల్ పేరుతో ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఎంబిబిఎస్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం బాగానే ఉంది కానీ ఎంబీబీఎస్ డాక్టర్ ఉండాల్సిన చోట ఆర్ఎంపీ డాక్టర్ వచ్చిరాని వైద్యచికిత్స చేస్తూ ఎంబీబీఎస్ డాక్టర్ లా బిల్డప్ ఇస్తూ రోగుల జేబులకు చిల్లు పెడుతూ సంపదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు."



# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

## బల్దియాలపై గులాబీ జెండా ఎగురవేయాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## బీఆర్ఎస్‌లోకి బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత

## గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి శ్రేణులు సంఘటితంగా పనిచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. గడపగడపకూ వెళ్లి రెండేండ్లలో కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టాలన్నారు. రాత్రింబవళ్లు శ్రమించి బల్దియాలు, జడ్పీలపై గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలతాప్రేమ్‌గౌడ్, వారి అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పాలనలో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు అభివృద్ధి కనుమరుగైందన్నారు.




# గొంతు కోస్తున్న చైనా మాంజా

## మాంజా విక్రయాలను అరికట్టడంలో పోలీసుల విఫలం

## సూచనలు, ట్వీట్లతో సరిపెడుతున్న వైనం

## తాజాగా కొండాపూర్‌లో యువకుడు.. ఉప్పల్‌లో టెకీకి తీవ్ర గాయాలు




9లో

# చికిత్స పేరుతో శ్రీ అంబికాలో దోపిడీ.



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పేరుకే అది ఎంబీబీఎస్ ఆసుపత్రి.కానీ అందులో వైద్యం చికిత్స అందించేది మాత్రం ఆర్ఎంపీ డాక్టర్.అర్హత మించి వైద్యం చేస్తున్న అడిగే వారు లేకపోవడం,తనిఖీలు చేసేవారు ఆ విషయమే మరచిపోవడంతో ఇదే అదునుగా ఇష్టారాజ్యంగా చికిత్స చేస్తూ సంపాదనే ధ్యేయంగా ఈ వ ు ు ం ద ు క ు సాగుతున్నాడు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో శ్రీ అంబిక ఆసుపత్రి ఎంబీబీఎస్ డాక్టర్ కృష్ణ కుమార్ పేరు మీద ఏర్పాటు చేశారు. కానీ అందులో చికిత్స అందించేది మాత్రం ఆర్ఎంపీ డాక్టర్ శ్రీధర్.ఈయన ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ రోగుల అమాయకత్వాన్ని 'క్యాష్' చేసుకుంటున్నాడు.ఈ ఆసుపత్రి ఆర్ఎంపీలతోనే నడుస్తుందంటే వైద్యవ్యాపారం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా చికిత్స, ఆసుపత్రికి వచ్చిన ప్రతివారికి టెస్ట్ లు రాస్తూ సామాన్యులను నిలువునా దోచుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా వైద్యఆరోగ్య శాఖాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తుండడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

**కఠిన చర్యలు అవసరం.**

ఎంబీబీఎస్ ఆసుపత్రితో ఉండాల్సిన డాక్టర్ ఉండకపోను ఆర్ఎంపీ డాక్టర్ తో అర్హతకు మించిన వైద్యం చేస్తున్న చేయిస్తూ అందినకాడికి ఆసుపత్రికి వచ్చే రోజుల జేబులకు చిల్లు పెడుతున్న ఈ ఆసుపత్రి పై వైద్యఆరోగ్య శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఇలాంటి ఆసుపత్రిలో ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి ఎంబీబీఎస్ ఆసుపత్రిలో ఎంబీబీఎస్ డాక్టర్సే మాత్రమే చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**తీరు..మారలే..!**

టీజీఎంసీ వైస్ చైర్మన్ డా.జీ. శ్రీనివాస్ ఎన్ఎంసీ చట్టం 34,54 ప్రకారం శ్రీ అంబికా ఆసుపత్రిలో అర్హతకు మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ శ్రీధర్ పై కేసు నమోదు చేశారు.సంబంధిత శాఖ అధికారులు కేసు నమోదు చేసిన హెచ్చరించిన్న కూడా అతని తీరు మారలే.చేసే చికిత్స ఆపలే.ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**బిల్లులు కూడా ఇవ్వట్లే..**

శ్రీ అబికా ఎంబీబీఎస్ ప్రైవేట్ ఆసుపత్రి నవాబ్ పేట్ మండలంలో ఏర్పాటు చేసిన దానిలో ఎంబిబిఎస్ డాక్టర్ కృష్ణ కుమార్ బదులు ఆ ఆసుపత్రిలో ఆర్ఎంపీనో ఏదో తెలియని శ్రీధర్ అనే వ్యక్తి చికిత్స చేస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు.అయితే ఆయన శ్రీ అబికా ఆసుపత్రికి వచ్చే రోగులకు బిల్లులు ఇవ్వడం లేదనే వినికిడి వినిపిస్తుంది.పరీక్షల పేరుతో మందుల పేరుతో అధిక బిల్లు చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నాడు.

**అర్హతకు మించి వైద్యం అందించొద్దు..**

అర్హతకు మించి వైద్యం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదు.ఎంబిబిఎస్ డాక్టర్ పేరుతో ఉన్న శ్రీ అంబికా ఆసుపత్రిలో ఎంబిబిఎస్ డాక్టరే చికిత్స అందించాలి.కచ్చితంగా తనిఖీలు చేస్తాం చర్యలు తీసుకుంటాం.

**స్వర్ణ కుమారి వికారాబాద్ డిఎంహెచ్వో..**

# కూకట్ పల్లి లో రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రూ.60.5 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు అంచనాలు...త్వరలో పనులు ప్రారంభం**

**కూకట్ పల్లి, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పర్యటనలో భాగంగా ఎన్ఆర్ ఎస్ఏ కాలనీ, డైమండ్ హిల్స్, సీబీసీఐడి కాలనీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు తమ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు, రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా బండి రమేష్ వెంటనే చర్యలు తీసుకొని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా రోడ్ల పనుల కోసం వర్క్ ఎస్టిమేషన్లు వేయించడం జరిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి అన్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి:

**సీబీసీఐడి కాలనీ రోడ్డు పనులకు రూ. 25 లక్షలు,**

ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, డైమండ్ హిల్స్ రోడ్డు పనులకు రూ. 35.5 లక్షలు, ఇంజనీరింగ్ అధికారులు త్వరలో టెండర్లు పిలిచి, రోడ్డు పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఇదివరకే గోపాల్ నగర్‌లో రూ. 80 లక్షల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభం కాగా,



డైమండ్ హిల్స్ ప్రాంతంలో ఐమాక్స్ లైట్లు, వీధి దీపాల ఏర్పాటు విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ అభివృద్ధి పనులన్నీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకుఇది నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రజల తరఫున బండి రమేష్ కు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం బి కే ఆర్

**కుత్బుల్లాపూర్, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బికేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు తీరుస్తూ కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం బస్తీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తూ మీలో ఒకడినై మీ సమస్యలు తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, నాగేష్, నాగరాజు యాదవ్, వెంకటరమణ, నాగరాజ్ యాదవ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## తెల్లదొరల గుండెల్లో వణుకు పుట్టించిన ధీరుడు వడ్డే ఓబన్న

**మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**

**కూకట్ పల్లి, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** స్వాతంత్ర పోరాట సమయంలో తెల్లదొరలను గడగడలాడించి వారి గుండెల్లో వణుకు పుట్టించిన ధీరుడు వడ్డెరల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, సంఘం ప్రతినిధులు నర్సింహా, బందప్ప, మైసయ్య, సత్తయ్య, సాయిలు, రాజు, నాగేష్, ఇనుగంటి రాజు, గోపాల్, శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాలలో బీజేపీ 'బూత్ నిర్మాణ అభియాన్ణ

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పటిష్టమైన బూత్ లే బీజేపీ గెలుపుకు పునాదులు: రాచకొండ యాదగిరి రెడ్డి ?పార్టీని అధికారంలోకి తెచ్చేది బూత్ కమిటీ సభ్యులే ఘనంగా 'బూత్ నిర్మాణ అభియాన్ణ కార్యశాల ?పాల్గొన్న జిల్లా కన్వీనర్ మద్రిపెల్లి సత్యమ్. గ్రామ స్థాయిలో ఉండే పటిష్టమైన బూత్ కమిటీలే రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మద్రిపెల్లి సత్యమ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?బూత్ కమిటీల వల్లే విజయాలు ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పాటు ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో కూడా బూత్ కమిటీలు సంఘటితంగా పనిచేయడం వల్లే విజయం సాధ్యమైందని గుర్తు చేశారు. అస్సాంలో గతంలో ఒక్క వార్డు సభ్యుడు కూడా లేని పరిస్థితి నుండి, హేమంత్ బిశ్వా శర్మ నేతృత్వంలో బూత్ కమిటీలను బలోపేతం చేయడం ద్వారానే అధికారం దక్కిందని ఉదహరించారు.?తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీయే ?తెలంగాణలో మొత్తం 36 వేల బూత్‌లకు గాను, ఇప్పటికే 12 వేల బూత్‌లలో బీజేపీ విజయం సాధించిందని, మరో 6 వేల బూత్‌లలో రెండో స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. దీన్నిబట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సరైన ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటే విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.?కాంగ్రెస్, బీఆర్ఎస్





పొత్తులపై ?గత 20 ఏళ్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద రాజకీయాల కోసం పొత్తులు పెట్టుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. "నువ్వు కొట్టినట్లు చేయి.. నేను ఏడ్చినట్లు చేస్తా" అన్న చందంగా ఆ రెండు పార్టీల తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కో-కన్వీనర్లు సాంబారి కళావతి, కార్యదర్శులు తుకారాం గౌడ్, బెజ్జారపు లవణ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొక్కు గంగాధర్, ఆముద రాజు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా నాయకురాళ్లు భానుప్రియ, గడ్డల లక్ష్మి, మేకల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్

**పెద్దపెల్లి జిల్లా రామగుండం కమిషనరేట్.క్రైమ్ మిర్రర్ జనవరి 11 న్యూస్ బీ** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖనిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ల పంపిణీ, డబుల్ బెడ్రూమ్ ఇళు ,,కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసీడింగ్లు,సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , దేవాదాయ ఒ అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

# దుర్గమ్మ గుడుల దగ్గర నీటి సౌకర్యం కల్పించిన సర్పంచు తండ మంజుల

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో దుర్గమ్మల గుడుల దగ్గర నీటి సౌకర్యం కోసం మొదటి పనిని దేవతల గుడుల దగ్గర నుంచి మొదలు పెట్టాలని సర్పంచు తండ మంజుల నరసింహ గౌడ్ పల్లెర్ల ఊరులోని దుర్గమ్మ గుడి, కాలనీలోని దుర్గమ్మ గుడి,సిద్దాపురం దుర్గమ్మగుడి దగ్గర చేతి బోరుకు (బోరింగ్ పంపు)కావలసిన కొత్త పైపులు,చంబర్ వంటి కొత్తవి బిగించి రిపేర్ చేయించడం జరిగింది.గ్రామ ప్రజలకు మరియు భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలియజేసారు.



# స్వామి వివేకానంద జయంతికి ముస్తాబైన గొల్లపల్లి



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** అట్టహాసంగా యువజన దినోత్సవ వేడుకలు విగ్రహానికి రంగులు వేయించిన సామాజికవేత్త డా. తాడూరి వంశీకృష్ణ.?వేడుకల్లో పాల్గొనాలని యువతకు పిలుపు.అంతర్జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గొల్లపల్లి మండల కేంద్రం వేడుకలకు సర్వ సిద్ధమైంది. స్వామి వివేకానంద ఆశయాలను స్మరించుకుంటూ రేపు నిర్వహించనున్న జయంతి ఉత్సవాల కోసం స్థానిక వివేకానంద విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దారు.ఐప్రముఖ సామాజికవేత్త డాక్టర్ తాడూరి వంశీకృష్ణ స్వయంగా చొరవ తీసుకుని, విగ్రహానికి రంగులు వేయించి వేడుకల కోసం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న వివేకానందుడి మాటలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రేపు జరిగే ఈ యువజన ఉత్సవాల్లో మండలంలోని యువతీ యువకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** ఆదివారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు మజ్జిగ మానసకు, లోడి అఖిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదల తొలగింపు కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మెయిన్ రోడ్డునుంచి సాగుబావి మైసమ్మ గుడికి వెళ్లే దారి వరకు మరియు కాముని గూడెం వరకు ఇరువైపులా జంగల్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ నరేష్,మాజీ సర్పంచ్ బిసు చందర్ గౌడ్,బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్,ఆరవ వార్డు మెంబర్ లోడి శ్రీనివాస్, లోడి మధు,లోడి శ్రీశైలం,లోడి మహేందర్,రాగటి మల్లేష్, బూడిది వెంకటేష్,లోడి రాజు ఆలకుంట్ల మల్లేష్,బిఆర్ఎస్వి మండల నాయకులు కదిరె నవీన్, నాగం మధు,మాదా నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామస్తుడైన మోతిలాల్ నాయక్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మరియు మోటాకొండూరు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత సోదరుడు వడ్డబోయిన శ్రీనివాస్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** ఆదివారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ఛ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,సర్పంచ్లు కట్టెకోల సుశీల హనుమంతు,తండ మంజుల నరసింహా,సోలిపురం ఎల్లారెడ్డి, చిన్నం బీరప్ప,దయ్యాల మాధవి శ్రీను,బండ శ్రీను,నాగుల సత్యనారాయణ,అంబోజు ధనమ్మ శంకరయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగే నరసింహ, మండల నాయకులు తవిటి నర్సిరెడ్డి,కందడి దశరథ రెడ్డి, తండ శ్రీశైలం, ఏనూతుల భాస్కర్, వెంకట్ రెడ్డి,ఎర్ర లింగారెడ్డి,దాసరి దయాకర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,లోడి నిఖిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

- అందించిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల సిద్దాపురం గ్రామాలకు చెందిన పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గండు రాణి,మంటిపెల్లి ఐలమ్మ ,కొమిరి పెంటమ్మకి పల్లెర్ల గ్రామ సర్పంచు తండ మంజుల నరసింహ గౌడ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తువుల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతాయి

- ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్



**భువనగిరి, జనవరి 11(క్రైమ్ మిర్రర్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ అన్నారు. ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది మార్క్సిస్టులేనని వారు తెలియజేశారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం (పిక్నిక్) శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూఢాచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ఎర్ర జెండా పాలనలో ఆకలి, దారిద్ర్యం, దోపిడి, అణిచివేత లేకుండా ప్రజలందరికీ విద్యా, ఉద్యోగం ఉపాధి అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో మాత్రం కులాల, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. విద్యా, వైద్యం సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చేయాలన్నా, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తగిన నిధులు కేటాయించాలని జహంగీర్ సూచించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా, మండల కార్యదర్శి, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి ప్రేమలత, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లెపల్లి లీల, గ్రామ నాయకులు ఎండి జహంగీర్, కడారి కృష్ణ, స్వామి, మల్లేష్, కిషన్, పాండు, బాల మల్లేష్, బాలరాజు, కళ్యాణి, జ్యోతి, హేమలత, కావ్య, ప్రీతి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# కొంతమంది జర్నలిస్టుల తప్పుల వల్ల అందరికి చెడ్డపేరు : మిరియాల వెంకటేశ్వర్లు

- మహిళా అధికారిపై తప్పుడు వార్త ఇవ్వడం దురదృష్టకరం
- మీడియా అంటే నమ్మకం లేకుండా పోయింది
- మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కొంతమంది జర్నలిస్టులు చేసే తప్పులకు మంచి వారు డ్యామేజ్ అవుతున్నారు అని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు అన్నారు.మహిళా అధికారిని పై తప్పుడు ప్రచారం చేస్తూ వార్తలు రాయడం బాధాకరం అన్నారు. ఈరోజుల్లో ప్రజలకు జర్నలిస్టులు,మీడియా అంటే నమ్మకం లేకుండా పోయింది..తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి అన్నం పెట్టే రైతుకు కొంత మంది మీడియాలో వేయడం సిగ్గుచేటు అన్నారు.ఒక మహిళ అధికారిని అని చూడకుండా తప్పుడు ప్రచారం చేయడం పనికిమాలిన చర్య అని చెప్పవచ్చు..మంత్రి కోమటిరెడ్డిపై అసత్య ప్రచారం చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.. తమ మనుగడను కాపాడుకోవడానికి కాకుండా జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు...

# మహాధర్నాను జయప్రదం చేయండి

- తుర్కపల్లి సురేందర్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జనవరి19 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక కర్షక మహా ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ సిఐటియూ జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి సురేందర్ కార్మికులకు పిలుపు నిచ్చారు.ఆదివారం వలిగొండ మండలకేంద్రంలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం 3 వ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులును, రైతును వ్యవసాయ కార్మికుల ను,పేదవాళ్లును ప్రక్కన పెట్టి పెట్టుబడు దారులను పెంచి పోషిస్తుందని,ఆధాని, అంబానీ బడా పెట్టు బడుదారుల శ్రేయస్సు కొరకు కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకోచింది. అంతేకాకుండా కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచిందని విమర్శించారు.యు పి ఏ ప్రభుత్వం హయాంలో వామపక్షాల ఎంపీలు తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంను నిరుకార్చడానికి గాంధీ పేరు మార్చడం, నిధులు రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి వేసిందని,అంతే కాకుండా రైతుల పొట్ట కొట్టె విద్యుత్ సంస్కరణలు చట్టం తీసుకోచిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక కర్షకుల పొట్ట గొట్టె చట్టాలను,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ జనవరి 19 న జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక కర్షక మహా ధర్నాలో కార్మికులు,రైతులు, వ్యవసాయకార్మికులు, పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఉవర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే నర్సింహా,హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,జన్ని జంగయ్య భ వన నిర్మాణ కార్మికసంగం వలిగొండపట్టణ అధ్యక్షులు మల్లా బీరప్ప, పోలేపాక స్వామి, శ్రీరాములు, లలిత,రేణుక, రామలింగం, భానుసుధ, ఇస్త్రాీ, లక్ష్మయ్య,లక్ష్మమ్మ, జగత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





## అత్యంత ఉత్సాహంగా 51 డివిజన్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఖమ్మం(క్రైమ్ మిర్రర్): సంక్రాంతి పండుగ సందర్భంగా గత 21 సంవత్సరాలు నుండి 51 డివిజన్లో హనుమాన్ దేవాలయ ప్రాంతంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతా ఉంది మరి గత 21 సంవత్సరం నుంచి అనేకమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అన్నారు ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యల దాదాపు 450 మంది ఈరోజు ముగ్గుల పోటీల్లో పాల్గొనడం జరిగింది పాల్గొన్న వారందరూ కూడా మరి ఈరోజు మన వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యులు అందజేయడం జరిగింది. అదేవిధంగా మరి టీఆర్ఎస్ హాస్పిటల్ అధినేత తోట లక్ష్మణ్ కుమార్ కూడా వీరికి అందజేయడం జరిగింది పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా బహుమతి మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్ రెండో బహుమతి ఫ్రిడ్జ్ మూడోది టేబుల్ గ్రైండర్, పాల్గొన్న ప్రతి మహిళా సోదరిమను కూడా మరి మంచి కన్సలిన్ బహుమతి అందజేయడం జరుగుతుంది మరి ఈ డివిజన్లో మన డివిజన్ నగర దీపికలు ద్వారా మహిళలు డివిజన్ కమిటీ సభ్యులు అదేవిధంగా ఈ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరశీ జరుగుతున్న ముగ్గుల భాగంగా ఈరోజు కూడా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈరోజు అధిక సంఖ్యలో మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనడం జరిగింది వారందరికి కూడా ధన్యవాదాలు ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు మన రాజ్య సభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర సతీమణి విజయలక్ష్మి ఈరోజు వారికి బహుమతులు అందజేయడం జరిగింది అని తెలియజేసినారు మొదటి జాలా లలిత రెండో బహుమతిగా బండారు కవిత మూడో బహుమతిగా పడగంటి త్రివేణి ఐదు కన్సోలేషన్ ప్రైస్ లో ఇవ్వడం జరిగింది వారిలో సిహెచ్ ప్రవళిక ఏ మహేశ్వరి పి త్రివేణి ఎన్ జ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి పద్మ డి రజిత కే పద్మ ఈ శరత్ ఝూల శ్రీ నాని అశోక్ కుమార్ రామనాథం పి ప్రసాద్ ఆర్ సుజాత వసంతలక్ష్మి మల్లికార్జున్ బి వెంకట్ ఏ సాయి జాల గోపాల్ ఆర్ ఉమా ఎస్ రమేష్

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

చౌటుప్పల్.జనవరి11. క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం ఎనగండి తండ గ్రామశాఖ నూతన కార్యవర్గమును ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కరంటోతు నీలు నాయక్,ఉపాధ్యక్షుడిగా పానుగోతు సక్కు నాయక్,నాను నాయక్,మహేష్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా పానుగోతు కిరణ్ కుమార్,కోశాధికారి గా పానుగోతు గణేష్,కార్యదర్శిగా లచ్చు నాయక్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలు నాయక్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించినా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## న్యాయవాదుల సమస్యలపై పనిచేసే ఐలు అభ్యర్థులను గెలిపించాలి

- ఐలు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి
- అభ్యర్థుల గెలుపుకుఇంటింటి ప్రచారం

క్రైమ్ మిర్రర్ వలిగొండ: న్యాయవాదుల సమస్యలపై నిరంతరం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు అభ్యర్థులు మందడపు శ్రీనివాసరావు ఎస్ నెంబర్160,సిహెచ్ శైలజ ఎస్ నెంబర్135 లను జనవరి 30 న జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికలలో అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి ఎన్నుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి ఇంటింటి ప్రచారంలో పిలుపునిచ్చారు. రామన్నపేట వలిగొండ లో సీనియర్ న్యాయవాది కొండూరు బాలరాజు,చీకటిమల్ల మణికంఠ మరియు ఇతర న్యాయవాదుల ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్ ను అందజేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. జూనియర్ న్యాయవాదులకు 10,000 ఉపకార వేతనం అండ్ ఇవ్వాలని ఆయన కోరారు జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి కోర్టులు జిల్లాలో అన్ని కోర్టుల కు నూతన భవనాలను వెంటనే నిర్మించాలని ఆయన కోరారు అలాగే 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఇలాంటి షరతులు లేకుండా డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య తదితరులు పాల్గొన్నారు.



# పశువు లేని పల్లె..నిస్సారమవుతున్న నేల

- రైతుకు నిజమైన బలం పశువులే,పొలానికి శక్తినిచ్చే పెంట కుప్పలు నేడు గ్రామాల్లో కనిపించకుండా పోతున్నాయి.
- ఇది కేవలం ఒక మార్పు కాదొ పల్లెటూరి ఆర్థిక వ్యవస్థకు ప్రమాద సంకేతం.

హైదరాబాద్, జనవరి 11(క్రైమ్ మిర్రర్): ఒకప్పుడు పల్లెల్లో తెల్లవారుజామున పశువుల గంటల శబ్దమే రోజుకు ఆరంభం. రైతు ఇంటి ముందున్న పశువుల పాక కేవలం పాలు ఇచ్చే స్థలం కాదు ,అది ఆ కుటుంబానికి రోజువారీ ఆదాయం, పొలానికి ప్రాణం, పల్లెకు ఆర్థిక ఆధారం.కానీ నేడు పరిస్థితి మారింది. ట్రాక్టర్ల శబ్దంలో ఆవుల అంకెలు, ఎద్దుల రంకెలు మెల్లగా మూగబోతున్నాయి. ఫలితంగా శతాబ్దాలుగా భూమికి బలాన్నిచ్చిన పశువుల ఎరువు కనుమరుగవుతోంది. ఇది ఒక అలవాటు మార్పు కాదొ వ్యవసాయ పునాదులే కదిలిపోతున్నాయి.

### నేలతల్లికి పశువే ప్రాణం

సారవంతమైన నేలలో కనీసం 1% సేంద్రియ కర్బనం ఉండాలి.కానీ నేడు రసాయన ఎరువుల అధిక వాడకం వల్ల ఇది 0.5% కంటే తక్కువకు పడిపోయింది, నేలలు సారం కోల్పోతున్నాయి..పశువుల ఎరువు అంటే కేవలం పోషకాలు కాదు నేల మృదుత్వాన్ని కాపాడుతుంది, నీటిని పట్టి ఉంచే శక్తిని పెంచుతుంది,మేలు చేసే సూక్ష్మజీవులను పెంచుతుంది,పశువుల ఎరువు వాడితే,నేల నీటిని నిల్వ ఉంచే శక్తి సుమారు 30% వరకు పెరుగుతుంది,తక్కువ వర్షం వచ్చినా పంట నిలబడగలుగుతుంది, కోట్లాది మేలు చేసే సూక్ష్మజీవులు నేలలో చురుకుగా పనిచేస్తాయి..పెంట లేకపోతే రైతు రసాయన ఎరువులపై ఆధారపడాల్సి వస్తుంది. దీంతో నేల కఠినమవుతుంది సాగు ఖర్చు పెరుగుతుంది..

### మాయమవుతున్న మేత భూములు

ఒకప్పుడు ప్రతి గ్రామంలో పశువుల మేత భూములు భూములు ఉండేవి.నేడు అవి ఆక్రమణలకు, రియల్ ఎస్టేట్‌కు బలవుతున్నాయి. దేశంలో పశుగ్రాసం కొరత సుమారు 40% వరకు ఉంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.. మేత సాగు చేసే రైతులకు సరైన ప్రోత్సాహకాలు లేవు ట్రాక్టర్లు వచ్చాయని ఎద్దులు అవసరం లేదనుకోవడం పెద్ద తప్పిదంగా మారింది.. పాల ధరలు రైతును ముంచుతున్న మార్కెట్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి దేశం.కానీ పాలు పితికే రైతు మాత్రం కష్టాల్లోనే ఉన్నాడు.గత ఐదేళ్లలో దాణా, మందుల ధరలు 60% పైగా పెరిగాయి,పాల ధర పెరిగింది కేవలం 10% మాత్రమే,పంటలకున్నట్లుగా పాలకు కనీస మద్దతు ధర లేదు ప్రైవేట్ డైరీలు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తూ రైతును నష్టపరుస్తున్నాయి.. మహిళల ఆర్థిక స్వేచ్ఛకు దెబ్బ పశు పోషణ అంటే గ్రామీణ మహిళల చేతిలో ఉండే రోజువారీ ఆదాయ వనరు. పాల అమ్మకం ద్వారా వచ్చే డబ్బుతోనే కుటుంబ ఖర్చులు నడుస్తాయి.పశువులు తగ్గితే మహిళల ఆర్థిక స్వేచ్ఛ దెబ్బతింటుంది రైతు కుటుంబం చిన్న అవసరాలకూ కూడా అప్పులపై ఆధారపడాల్సి వస్తుంది ఇప్పుడు చేయాల్సింది ఏమిటి? ప్రభుత్వం పశుపోషణను “అనుబంధ రంగం”గా కాకుండా వ్యవసాయానికి ప్రాణధారంగా గుర్తించాలి. లిదానికి తీసుకోవాల్సిన ప్రధాన చర్యలు పశువుల ఎరువు వాడే రైతులకు సేంద్రియ బోనస్ ఇవ్వాలి, పాలకు శాస్త్రీయంగా లెక్కించిన మద్దతు ధర ప్రకటించాలి గ్రామాల్లో మేత భూములను రక్షించి పశుగ్రాసం పెంచాలి సహకార డైరీలను బలోపేతం చేసి మధ్యవర్తుల దోపిడీ అరికట్టాలి పెంట తగ్గితే , రసాయనాల వాడకం పెరుగుతుంది రసాయనాలు పెరిగితే సాగు ఖర్చు పెరుగుతుంది ఖర్చు పెరిగితే అప్పులు పెరుగుతాయి ఇది ఒక విషవలయంగా మారి పుడమిని,పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది , రైతుకు ఆర్థిక భారంగా మారుతుంది.. పశువును భారం అనుకుంటే రేపటి వ్యవసాయమే భారం అవుతుంది. పల్లెలో పశువు ఉంటేనే నేలకు బలం, రైతుకు ప్రాణం,దేశానికి క్షేమం...





## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**చౌటుప్పల్.జనవరి11. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ మండల్ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల అప్పల రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్ ,జిల్లా అధ్యక్షుడు భోగచంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి రెడ్డి,కోశాధికారి తునికి దశరథ,ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి లచే చే ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలాధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, భారత మధు, భీమనపల్లి బలరాం,చలమందారెడ్డి, శివ,వెంకటేష్,శివ చారి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగోదా అమ్మవారికి కుడారై ఉత్సవం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా దేవస్థానం యందు శ్రీ గోదాఅమ్మవారికి కూడారై ఉత్సవము నిర్వహించడమైనది. ఈ ఉత్సవం విశేషమేమనగా గోదాదేవి రంగనాధుడిని తన చెలులు గోపికలతో కలిసి ఈవిధంగా స్తుతించింది పాలు, అన్నం మునిగేలా నెయ్యి పోసి ఆమధుర పాల పదార్ధం మోచేయి వెంబడి కారునట్లు నీతో కలిసి కుర్చుని చల్లగా హాయిగా భుజించవలెనని కోరింది.అందులో భాగంగా అమ్మవారిని 108 గిన్నెలతో పాయసం నివేదన చేయడమైనదని అర్చకులు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. తేది:14.01.2026 బుధవారం రోజున శ్రీగోదారంగనాధస్వామి వారి కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ గోదారంగనాధ స్వామి వారి సేవలో తరించవలసినదిగా కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



# సిపిఐ శత వసంతాల ముగింపు సభకు పెద్దఎత్తున తరలిరండి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చౌటుప్పల్.జనవరి 11. క్రైమ్ మిర్రర్ :** సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18 న ఖమ్మం నగరంలో 5లక్షల మందితో నిర్వహించే "భారీ బహిరంగ సభ"కు అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జరిగి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనవరి 18న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సభ విజయవంతం కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించామని తెలిపారు.ఈ బహిరంగసభ కు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతారన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన సిపిఐ పార్టీ ఈ దేశంలో జరిగిన ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందని పేర్కొన్నారు.పేద ప్రజల హక్కుల కొరకై వారి గొంతుగా నిలబడ్డ సిపిఐ పార్టీ ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల తరఫున, దోపిడి, పెట్టుబడిదారుల వర్గాల ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు



నిర్వహించిందన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు ప్రజలు, శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి,సీపీఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,ఉడుత రామలింగం,పిల్లి శంకర్,టంగుటూరు రాములు,బద్దుల సుదాకర్,దాసరి మనోహర్ పాల్గొన్నారు.

# సింగపంగా నరేష్ దశదిన కార్యక్రమానికి నిత్యవసర సరుకులు అందజేసిన

**టిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నరసింహ గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన సింగపంగా నరేష్ గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం దశదిన కార్యక్రమానికి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఐదు లీటర్ల నూనె అందజేసిన టిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నరసింహ గౌడ్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదుటి తిరుమలేశా, మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు బైకని సైదులు, సీనియర్ నాయకులు తండా శ్రీనివాస్ గౌడ్,తండా



యాదయ్య గౌడ్ ,కొండూరి నర్సింహా గౌడ్, గడ్డం అంజయ్య, టిఆర్ఎస్వి యూత్ వింగ్ నాతి రాజు గౌడ్, యూత్ ప్రెసిడెంట్ తండా మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులుగా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో మున్సిపాలిటీ పరిధిలో మారుతీ నగర్లో తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పిఎంపి పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం జిల్లా సమావేశం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివగారి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు స్థానిక గ్రామీణ వైద్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యవరపు జగదీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ఎంపి పిఎంపి కమ్యూనిటీ పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షుడిగా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆయనకు నియమాక పత్రాలను



అందించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాతో ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని వారి సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా నాయకత్వంతో కలిసి పని చేస్తానని గ్రామీణ వైద్యులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చునని 24 గంటలు సంఘ శ్రేయస్సు కొరకు అందుబాటులో ఉంటాను అని వచ్చే సంవత్సరం శ్రీరాములు వారి సన్నిధిలో ఇదే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామా అని అయిన సందర్భంగా తెలిపారు.

# ప్రజల కష్టాలకు ప్రభుత్వం అండ

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పామేన భీం భరత్**

**నవాబ్ పేట్ మండల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజల కష్టాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పామేన భీం భరత్ అన్నారు.ఆదివారం నవాబ్ పేట్ మండలం యావపూర్, ఆర్కతల, అక్నాపూర్, అత్తాపూర్,ఎల్లకొండ, మామదాన్ పల్లి,లింగంపల్లి నవాబ్ పేట్, గంగ్యాడ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ నివాసంలో చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరిన వారికి మానవతా దృక్పథంతో అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీలో ఎలాంటి జాప్యం వహించకుండా వెంటనే లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. ?కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని, పేద వారికి అండగా ఉండడం తమ కర్తవ్యమని అన్నారు. చెక్కులు అందిన లబ్ధిదారులు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కష్టకాలంలో ఆదుకున్నందుకు లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, పార్టీ ఇంచార్జ్ భీం భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, యావపూర్ గ్రామ సీనియర్ నాయకులు లక్ష్మణ్, అశోక్ కుమార్, ప్రవీణ్, సత్యనారాయణ, సంజీవ, నర్సింలు, రాములు, మల్లయ్య, రాజ్ కుమార్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ నూరేళ్ల ప్రస్థానం

**పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేసేది కమ్యూనిస్టులే...**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధనుంజయ నాయుడు పిలుపు**

**జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి**



**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** భారత గడ్డపై సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 న ఖమ్మంలో జరిగే చారిత్రక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలో వివిధ మండలాల సిపిఐ కార్యదర్శులు జిల్లాస్థాయి ప్రజాసంఘాల బాధ్యుల తో కలసి మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి సిపిఐ పార్టీ వెళ్లి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కలబడి, నిలబడి పోరాటం చేస్తుందని ఆ పోరాట చరిత్ర పునాది గానే గత వందేళ్లు గా అధికారంలోకి రాకపోయినా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఏకైక వామపక్ష పార్టీ సిపిఐ అని, కార్మిక కర్షక విద్యార్థి యువజన రైతు మహిళ ప్రజా సంఘాలను నిర్మించి వారి హక్కులకై నినదించి రాజీలేని పోరాటాలు కొనసాగించి ఈ శతాబ్దంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాల ముగింపుకు ప్రపంచంలోని 40 దేశాల్లోని ప్రతినిధులు హాజరవుతున్నారని దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఈ బహిరంగ సభకు తరలివస్తున్నారని అందువల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఇంటికో మనిషి వీధికో బండి బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారి వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను , మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ముత్యాల భాస్కర్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం బి కే ఆర్

**కుత్బుల్లాపూర్, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బికెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బికెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు తీరుస్తూ కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం బస్తీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తూ మీలో ఒకడినై మీ సమస్యలు తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, నాగేష్, నాగరాజు యాదవ్, వెంకటరమణ, నాగరాజ్ యాదవ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎదుళ్ళ గూడెంకు చెందిన నోముల నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. మృతునితో స్థానిక ఉజ్వల హైస్కూల్లో 2006-07లో పదో తరగతి చదువుకున్న మిత్రులు ఆదివారం మృతుని కుటుంబానికి 51,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోద రంజిత్ గౌడ్,ఎల్లుండ కృష్ణారెడ్డి,దంతూరి అరుణ్ కుమార్ గౌడ్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, జోగు సురేష్,పగడాల ఉపేందర్,బోడపట్ల ప్రవీణ్ రెడ్డి,గోద రాజు గౌడ్,ఎడమ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరూర్ లో జనవరి 14 న శ్రీ మల్లికార్జున స్వామి బోనాలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బోనాల పండుగ జనవరి 14 న ఉన్నందున ముస్తాబు చేస్తున్న యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న భోగి పండుగ రోజున శ్రీ మల్లికార్జున స్వామికి బోనాలు సమర్పిస్తున్నామని అన్నారు.అనంతరం కసరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఊరి గ్రామ ప్రజలందరూ శ్రీ మల్లికార్జున స్వామి, మల్లన్న స్వామి గుడి వద్దకు రాగలరని యాదవులందరూ సహకరించగలరని కోరారు.

# బల్గూరి నరేష్ రెడ్డిని సన్మానించిన ఏజేఆర్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ బల్గూరి నర్సిరెడ్డిని ఆదివారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పల్లం రాజు,బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల దిక్సూచి డి ఎస్ ఎఫ్

**రామోజీ ఫిల్మ్ సిటీలో డి ఎస్ ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు**



**కూకట్ పల్లి, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ, డిఎస్ ఫ్ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు రామోజీ ఫిల్మ్ సిటీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు మాట్లాడుతూ డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల దిక్సూచి డి ఎస్ ఎఫ్ అని, ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు అన్నారు. తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్ ని సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు ఆదివారం రామోజీ ఫిల్మ్ సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్ ఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం డిఎస్ఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించి, రాష్ట్ర కమిటీ నాయకులను సన్మానం చేశారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని డి. ఎస్. ఎఫ్ నాయకులతో భేటీ అయి దిశ నిర్దేశం చేశారు. అదేవిదంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్, మదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జె.ఎన్టీ.యూ.హెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే దీనిలో ముఖ్యంగా

1.పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితం నిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమా ను 2020లో పోరాడి సాధించింది.

2.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్.

3. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపుకై పోరాడి సాధించింది.

4. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్ట్రాంట్ పరీక్ష విధానంను పోరాడి సాధించింది.

5. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించింది.

6. పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎస్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు వివేక్ పటేల్, ప్రధాన కార్యదర్శి గడ్డం సతీష్ గౌడ్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను, ప్రధాన కార్యదర్శి మౌనిక యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు మారుతీ, ఉత్తర తెలంగాణ అధ్యక్షులు బత్తుల సాయి రాజు, ధర్మ తేజ, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, జె. ఎన్టీ. యూ హెచ్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ రేవంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొంతు కోస్తున్న చైనా మాంజా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చైనా మాంజా నగర ప్రజల గొంతు కోస్తోంది. ముఖ్యంగా రోడ్డుపై వెళ్లే ద్విచక్రవాహనదారుల పాలిట ఈ చైనా మాంజా యమపాశంగా మారుతోంది. ఎప్పుడు, ఎటు నుంచి వచ్చి మెడకు చుట్టుకుంటుందో తెలియక వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. నైలాన్ సింథటిక్ ఫైబర్తో తయారు చేసిన చైనీస్ మాంజాకు గాజుపొడి, లోహపు చూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒకసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి, ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువుకు కారణం అవుతోంది.దమనుషులకే కాకుండా జంతువులు, పక్షుల ప్రాణాలకు కూడా ఈ మాంజా ముప్పుగా పరిణమిస్తోంది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు చైనా మాంజా బారినపడి తీవ్ర గాయాలకు గురయ్యారు. వీరిలో విశాఖపట్నం ప్రాంతానికి చెందిన కుంధం సూర్యతేజ(33) ఆదివారం పనిమీద బయటకు వెళ్లి, తిరిగి గచ్చిబౌలి నుంచి ద్విచక్రవాహనంపై కొండాపూర్ బొటానికల్ గార్డెన్ ఫ్లైఓవర్ మీదుగా వెళ ్తుండగా ఒక్కసారిగా చైనామంజా తన భుజానికి తగిలి భుజం నుంచి ఛాతీ వరకు తీవ్ర రక్తస్రావమై గాయాలకు గురయ్యాడు. మరో కేసులో ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ సమీపంలో ఆదివారం ఉదయం బైక్పై వెళ్తున్న సాఫ్ట్వేర్ ఇంజినీర్ సాయివర్ధన్రెడ్డి చైనా మాంజాతో తీవ్రంగా గాయపడ్డాడు. మెడపై లోతైన గాయం కావడంతో చికిత్స కోసం స్థానికులు అతడిని దవాఖానకు తరలించారు. చైనా మాంజాతో అమాయక ప్రజల గొంతులు తెగి ప్రాణాలు పోతుంటే పోలీసులు మాత్రం కంటితుడుపు చర్యగా సూచనలు జారీ చేయడం, ట్వీట్లతో సరిపెడుతున్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటే నగరంలోకి చైనా మాంజా ఎలా వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా గాలిపటాలు, మాంజా తయారీ, విక్రయాలు జరిపే నగరంలోని ధూల్పేట, మంగళ్హాట్లో పోలీసులు తనిఖీలు జరిపిన దాఖలాలు పెద్దగా లేవని అక్కడే కాకుండా నగరంలోని గాలిపటాల విక్రయ, తయారీ కేంద్రాల్లో మాంజా తయారీ, విక్రయాలపై పోలీసులు నిఘాపెడితే ఇలాంటి ఘటనలు పునరావృతం కావాంటున్నారు జనం. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు జనం గొంతు కోస్తున్న చైనా మాంజా తయారీ, విక్రయాలను అరికట్టడంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైనట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. గత సంవత్సరం లంగర్హౌస్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ ఆర్మీ జవాన్ మెడకు చైనీస్ మాజా తాకడంతో తీవ్రంగా గాయపడిన జవాన్ మృత్యువాత పడిన విషయం తెలిసిందే.



# సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ముగ్గుల పోటీలు

**కైట్ ఫెస్టివల్ ఐక్యతకు మారు పేరు...పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రకాశం నగర్ డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో భరత్ నగర్ లో పోచమ్మ టెంపుల్ దగ్గర ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ ఆధ్వర్యంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు సౌజన్యంతో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముగ్గుల పోటీలలో మహిళల సోదరీమణులు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మహిళాసోదరీమణులు వేసిన ముగ్గుల ను తిలకించి మహిళలను అభినదించి, అనంతరం పోటీలో విజేతలకు ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న వారికీ బహుమతులు అందజేయడం జరిగింది. కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ గణేశ్ ఆలయం దగ్గర నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి సత్యం శ్రీరంగం హాజరై, వారి చేతుల మీదుగా పతంగులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతి బింబం సంక్రాంతి. మహిళలందరూ సంతోషంగా వారిలో ఉన్న కళ నైపుణ్యాన్నివెలికితీయడానికి రంగురంగుల ముగ్గుల పోటీలు దోహదపడుతాయని అన్నారు. ముగ్గుల పోటీల ద్వారా మహిళలలో సృజనాత్మకత బయటపడుతుందని, మహిళలందరూ వారి వాకిళ్లలో ముగ్గులు వేసి ఒక్కొక్కరి నైపుణ్యం బయటికు వెళ్లబుచ్చుతారని తెలిపారు. పతంగులు ఎగరవేసటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాల బారిన పడవొద్దని, తల్లితండ్రులు అవగాహనా కల్పించాలని, పండుగ అందరు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు టోచర్, నరసింగరావు, బేగంపేట్ రమేష్, వరహాల స్వామి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాలు రాధా, జోజమ్మ, జాన్ దేవదానం, సుర్జీత్ గౌడ్, నరసింహ యాదవ్, సప్పిడి భాస్కర్, ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ అధ్యక్షురాలు కర్నాటి శివలక్ష్మి, వ్యవస్థాపకులు అరుణ ఉపద్రష్ట సాయి అలేఖ్య, ఆర్గనైజర్ వరుదు సుజాత, చున్ను పాషా, భరత్, అశోక్ ముదిరాజ్, వెంకటేష్, భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బాల, అరుణ్ గౌడ్, భరత్ వంశీ, చిటుకోరు కృష్ణ, పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున హాజరైనారు.

